విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 25 సెప్టెంబరు, 2025 4 పేజీలు

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే.ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గంలో పెండింగ్ విషయాలను సీఎం దృష్టికి తెచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబుకి వినతి పత్రాలు అందజేశారు. అలాగే వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రశాంతమ్మ వినతులపై స్పందించిన సీఎం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించిన కమిషనర్

విశాలాంధ్ర-కావలి: కావలి మునిసిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో మొదటి రోజులో భాగంగా బుధవారం రైల్వే రోడ్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఎంఈపిఎంఏ సభ్యులు తయారు చేసిన వస్తువులు "వస్త్రా", "కథ", "ఆభరణ" మరియు "ఆహా" కి సంబందించిన రాగి పిండి, మల్టి గ్రెయిన్ పిండి, వడియాలు, ఊరగాయలు, మగ్గం వర్క్ శారీస్, పింగాణీ గ్లాసులు, పింగాణీ బొమ్మలు, ఫినోయల్, వర్క్ బ్లౌజ్ లు, ఎంబ్రాయిడరీ డ్రెస్ లు వంటి వస్తువులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యము చిన్న వ్యాపారముల నుంచి పెద్ద పెద్ద వ్యాపారము వ్యాపారస్తులను చేయడం ఓఎన్‌డిసి ద్వారా పొదుపులు సంఘ మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్లైన్ మార్కెటింగ్ చేసుకొనుటకు అవకాశము తద్వారా లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు లక్షాదికారి కావాలి అనేది ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు పంచసూత్రాలు పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. సాయి రామ్, ఇండి యన్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, ఎ.ఇ. షైనీ, టిఐడిసిఓ హౌసింగ్ జనార్ధన్, మెప్మా స్టాఫ్ సి ఎం ఎం భారతి, సి.ఓ.లు - బి. కొండయ్య, కె. ప్రతాప్ కుమార్, కె. అరుణ కుమారి, .ప్రసన్న, ఐ. సునీత, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూరుతుంది:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు చేకూరనుందని, ఇది ఒక పొదుపు పండుగ అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో జీఎస్టీ 2.0 సంస్కరణపై జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వ్యవసాయం, పారిశ్రామిక, భవన నిర్మాణం, విద్యారంగం, వర్తక రంగాలకు ఎంతో ఊతమిస్తుం దన్నారు. ప్రజలు వినియోగించే నిత్యావసరాలు, మెడిసిన్, వ్యసాయ పరికరాలు, భవన నిర్మాణ సామాగ్రి, ఆటోమొబైల్ రంగాల్లోని ఉత్పత్తులపై భారీగా జీఎస్టీ తగ్గిందన్నారు. దీంతో ధరలు తగ్గి అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా సిమెంటు ధరలపై జీఎస్టీ 28శాతం నుంచి 18శాతానికి తగ్గడంతో భవన నిర్మాణ రంగం బలోపేతమవుతందన్నారు. నిత్యావసరాలు పూర్తిగా ప్రజలకు అందుబాటు ధరల్లో లభ్యమవుతాయన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రిపై జీఎస్టీ తగ్గడంతో తల్లిదండ్రులకు ఊరట కలుగుతుందన్నారు. ఇలా అన్నిరకాలకు జీఎస్టీ 2.0తో ప్రయోజనాలు మెండుగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. రాష్ట్రంలో 8వేల కోట్ల రూపాయల మేర ప్రజలకు లబ్ధి చేకూరనున్నట్లు చెప్పారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పెరుగుతుందని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

కందుకూరులో హిజ్రాల ఆగడాలు

ప్రజలపై విచక్షణా రహితంగా దాడులు
మద్యం, గంజాయి మత్తులో రెచ్చిపోతున్న హిజ్రాలు
అందిని గాడికి దౌర్జన్యంగా డబ్బులు వసూళ్లు
అడినంత ఇవ్వకుంటే ప్రజలపై సైకోల్లా దాడులు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరులో హిజ్రాలు రెచ్చిపోతున్నారు. వాళ్ళ వసూళ్లు పర్వం పరాకాష్టకు చేరింది. అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తాజాగా మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని ఓ వైద్యశాలకు వెళ్లి నానా హంగామా చేశారు. అడిగినంత దసరా మామూళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ ఉండే స్టాఫ్ తో వాగ్వాదానికి దిగుతూ దురుసుగా ప్రవర్తించారు. ఫుల్లుగా మద్యం సేవించి గంజాయి గబ్బు నోరుతో అక్కడ ఉన్న వారిపై బూతు పురాణంతో నానా రచ్చ చేశారు. ఆపై అక్కడున్న వాళ్ళతో వాదనకు దిగుతూ వారిపై కలబడ్డారు. అక్కడ పనిచేసే ఓ నర్సుని జుట్టు పట్టుకుని కొట్టుకుంటూ రోడ్డు మీదకి తీసుకువచ్చారు. అదే సమయంలో ఆ వైద్యశాల డాక్టర్ వచ్చి తప్పించబోవడంతో ఆయనపై కూడా దాడి చేయడానికి తెగబడ్డారు. నడిరోడ్డుపై బట్టలు విప్పి ప్రజలను అసభ్యతకు గురి చేసారు. నగ్నంగా డాక్టర్ ముందు నుంచుని బూతులతో విరుచుకు పడ్డారు. ఇక్కడే కాకుండా పట్టణమంతా వీరి అరాచకాలు ఎక్కువయ్యాయని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే వీరిని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

హిజ్రాల అరాచకాలను ముక్తకంఠంతో ఖండించిన వ్యాపారస్తులు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం హరిణి ప్రజా వైద్యశాల లో హిజ్రాలు మూకుమ్మడిగా నర్సు పై దాడి చేయడానికి కందుకూరు పట్టణం లోని అన్ని వ్యాపార వర్గాలు బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ముక్త కంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా వారు కొన్ని తీర్మానాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా కందుకూరు నగర ప్రజలు హిజ్రాల పట్ల చూపెడుతున్న దయ,దాక్షిణ్యాలను వారు ఈ మధ్యకాలంలో పలుమార్లు దుర్వినియోగపరచుచూ అనేక ఇక్కట్లకు గురి చేస్తున్న కారణంగా సమావేశంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు, వ్యాపార వర్గాలు, ఇతర సామాజిక వర్గాల సభ్యులందరూ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాలు చేశారు. హిజ్రాలను ఇకమీదట సాటి బిచ్చగాళ్ళ వలె చూడాలన్నారు. ఇళ్లల్లో జరుగు శంకుస్థాపనలు, గృహప్రవేశాలు, పెళ్లిళ్లు, బారసాల, ఇతర ఏదేని సంతాప కార్యక్రమములకు హిజ్రాలు వచ్చినట్లయితే మన స్తోమతమేరకు మనం ఇచ్చినదే వారు తీసుకొనవలెను. మనల్ని పెద్దమొత్తంలో ఇమ్మంటూ డిమాండ్ చేయరాదు. అందు నిమిత్తం అటువంటి ఇబ్బందులు ఎదురైన చోట,

2

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో

జాతీయ సేవా పథకం దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఉపకులపతి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన

2

స్వదేశీ వస్తువులనే వాడుదాం- స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దాం కేతంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : స్వదేశీ వస్తువులనే వాడి స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం నగరంలోని పెద్ద బజార్ ప్రాంతం డైకాస్ రోడ్డులో జీఎస్‌టీ 2.0పై వ్యాపారులకు, స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీ అంగళ్లు, బిరియానీ హెూటళ్లకు,పండ్ల వ్యాపారులవద్దకు వెళ్లి జీఎస్‌టీ 2.0 ద్వారా ప్రజలకు జరుగుతున్న లబ్ధిని

2

హిజ్రాల అరాచకాలను ముక్తకంఠంతో ఖండించిన వ్యాపారస్తులు

(మొదటి పేజీ తరువాయి)తగురీతిన బుద్ధిచెప్పి పోలీసువారికి అప్పగించాలని తీర్మానించారు. అదేవిధంగా వారికి ప్రభుత్వం నుంచి ప్రతినెల 6000 పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి ఎన్నో సౌకర్యాలు కల్పించినప్పటికీ వారు ఈ విధంగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని అక్కడికి విచ్చేసినవారు అభిప్రాయపడ్డారు. తరువాత శాసనసభ్యులు నాగేశ్వరరావుని, సబ్ కలెక్టర్ ను, డీఎస్పీ, సీఐ, ఎస్సైలను కలిసి వినతి పత్రం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరని ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రెసిడెంట్ కోట నరసింహం, రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, గోల్డ్ షాప్ ప్రెసిడెంట్ సుబ్బరాయుడు, నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్ శ్రీరామ్, ఆర్యవైశ్య నాయకులు కాకుమాను ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తూరి సుధాకర్ రావు,తాతా లక్ష్మీనారాయణ, భారత్ టైలర్ మహేష్, అర్జున్, కాకుమాని రవి, అన్ని వ్యాపార వర్గాల వారు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి) జాతీయ సేవా పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. "ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి సమాజంలో చైతన్యాన్ని పంచడంలో ఎన్నడూ తక్కువ కాదని. విద్యార్థులు సమాజానికి సేవ చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేస్తారు" అని ఉద్ఘాటించారు. జాతీయ సేవా పథకం 1969లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువజన కార్యక్రమం. 1964-66లో డా. డి.ఎస్. కొఠారి నేతృత్వంలోని విద్యా కమిషన్ విద్యార్థులను సామాజిక సేవతో ముడిపెట్టాలని సూచించింది. ఆ సిఫారసు ఆధారంగా, 1967లో రాష్ట్రాల విద్యాశాఖమంత్రుల సమావేశంలో ఎన్ఎస్ ఎస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోబడింది. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత మాట్లాడుతూ,ఎన్ఎస్ ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సహకారం, సేవా భావన పెంపొందించడంలో సహాయకంగా ఉంటాయి. ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా వ్యక్తిగత మరియు సామూహిక సామర్థ్యాలు పెరుగుతాయి" అన్నారు.కార్యక్రమంలోభాగంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డా. కె. సునీత కలిసి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ పదార్థాలు, చెత్తను శుభ్రం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. వెంకట్రాయులు, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా. అల్లం ఉదయశంకర్, ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎస్ బి.సాయినాథ్, డా. ఆర్ వి ఎస్ శంకర్, డా పిబి సుచరిత, పి.ఆర్.ఓ డా. నీల మణికంఠ, అలాగే విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వాడుదాం- స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దాం కేతంరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)వివరించారు. ప్రధాని మోదీ ఎంతో ఉన్నత ఆశయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు దసరా కానుకగా దీన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. వైద్యం పరంగా ఎంతో కీలకమైన ఔషధాల ధరలను కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నుంచి మినహాయించిందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. అలాగే ప్రజలకు బీమా కల్పించేదానిపై కూడా పన్నును తొలగించిందని వెల్లడించారు. పిల్లలకు ఉపయోగపడే పెన్సిళ్లు, బుక్కులు, ఇతర వస్తువులపై కూడా జీఎస్టీ లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాల్లో మన దేశం పరపతి పెరిగిందని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన అందుతోందని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని, పి4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని చెప్పారు. జీఎస్టీ ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని, వ్యాపారులు కూడా జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తున్నారని అన్నారు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,మంత్రిగా నారాయణను ప్రజలకు అత్యధిక మెజార్టీతో గెలిపించారని చెప్పారు.ఎంపీ సహకారంతో దగదర్తి ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కూడా త్వరగా పూర్తవుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలోటీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఎండి జాకీర్ షరీఫ్, 43 డివిజన్ టిడిపి అధ్యక్షులు షేక్ జమీర్, టిడిపి మైనారిటీ నాయకులు షేక్ ఫజల్ అహమద్, షేక్ హాజీ, సయ్యద్ ముజహర్, ఖాదర్ బాష, జవాద్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు గౌసున్నీసా, జాన్సీ పాల్గొన్నారు.

జీఎస్టీ ఫలాలపై అవగాహనా కార్యక్రమాలు : కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లాలోని ప్రజలందరికి జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు ఇంటింటికి జీఎస్టీ ఫలాల పేరుతో తగ్గిన నిత్యావసర వస్తువుల వివరాలకు, కలుగుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికి వివరించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో కలిగే ప్రయోజనాలను ఈనెల 30 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు, మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిటల్ సాధికారతపై అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు, వికాస్ విశ్వాస్ నమ్మకమైన అభివృద్ధిపై అక్టోబర్ 14 నుంచి 18వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. అక్టోబర్ 19న జీఎస్టీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు.

జిఎస్టి సేవలు మరింత సులభం : జాయింట్ కమిషనర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే జీఎస్టీ 2.0 వలన పన్నుల తగ్గింపుతో పాటు జీఎస్టీ రిజిస్ట్రేషన్, రీఫండ్, జీఎస్టీ వివాదాల పరిష్కారం వంటి సేవలు చాలా సులభతరమైనట్లు జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ చెప్పారు. జీఎస్టీ కలిగే విస్తృత ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జీఎస్టీ 2.0తో ప్రజలకు అవసరమయ్యే ప్రధాన వస్తువులన్నీ 5, 18శాతం పరిధిలోకి వచ్చినట్లు చెప్పారు. దీంతో ప్రజలకు ఆర్థికంగా మేలు కలుగుతుందన్నారు. క్యాన్సర్ మెడిసిన్స్, ఇన్సూరెన్సులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామంగా ఆయన చెప్పారు. తమ శాఖ ఆధ్వర్యంలో దుకాణాలను, షాపింగ్ మాల్స్‌ను తనిఖీ చేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జీఎస్టీ అమలు తీరును పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పూర్తిస్థాయిలో జీఎస్టీ ఫలాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

నూతన విద్యా విధానంపై బిటిఏ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-కందుకూరు : బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల నందు నూతన జాతీయ విద్యా విధానం- విద్యా వ్యవస్థ పై దాని ప్రభావం అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ బాల బోయిన చే సెమినార్ నిర్వహించడం జరిగింది. నూతన జాతీయ విద్యా విధానం హిందీ భాషను బలవంతంగా హిందీ యేతర రాష్ట్రాలలో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తుందని అంతేకాకుండా వృత్తి విద్యలను ప్రవేశపెట్టి సనాతన ధర్మంలోని వివక్షను ప్రోత్సహించే విధంగా ఉందని తెలియజేశారు. విద్య అనేది మానవ సమాజాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేయాలని దేశ సమగ్రతను పెంపొందించే విధంగా ఉండాలనే విద్యా లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బి టి ఏ ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని,మన ప్రభుత్వ పాఠశాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ పిల్లలే అధికంగా వస్తారని ఆ పిల్లలలో విద్యాభివృద్ధికి మన బి టి ఏ ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలనిసూచించారు

ముత్తుకూరు పీ.హెచ్.సీని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలి

అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వైద్య కళాశాలల విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చిన అద్భుతమైన సమాధానం విన్న తర్వాత వైసీపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలి. మంత్రి మాట్లాడిన పాయింట్లకు వైసీపీ 11 మంది సభ్యుల్లో ఒకరైన సమాధానం చెప్పగలరా వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారు.వ్యవసాయ శాఖ నుంచి మొదలు పెడితే ఇరిగేషన్, ఆర్ అండ్ బీతో హెల్త్ తదితర శాఖలన్నింటిని మూసేశారు నెల్లూరులో అపోలో, కిమ్స్ ముఖ్యమైన ఆస్పత్రులు 2014-19లో ఆ ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని అడిగితీసుకున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వందలాది మందికి సాయం చేయగలుగుతున్నాం సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో పదిహేను నెలల పాలనలో ప్రతి నియోజకవర్గంలో కోట్ల రూపాయల సాయాన్ని బాధితులు అందుకున్నారు మా నియోజకవర్గం సర్వేపల్లిలోనూ 370 మందికి పైగా బాధితులకు రూ.4 కోట్ల వరకు సాయం అందించగలిగాను గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్ఎఫ్ ఊసే లేదన్నారు. ముత్తుకూరు మండలంలో కృష్ణపట్నం పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలు, ఏపీ జెన్ కో, పెన్నాసిమెంట్ తదితర కంపెనీల్లో 10 వేల మంది వరకు పనిచేస్తున్నారు వీరికి వైద్యసేవలు అందించేందుకు ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

'లోక్ కళ్యాణ మేళా" ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కావలి: కావలి మునిసిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన "లోక్ కళ్యాణ మేళా"ను వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని గౌరవ మెప్మా యం.డి. టి. తేజ్ భరత్ మరియు పి.డి. బి. లీలా రాణి పిలుపునిచ్చారు. కావలి మునిసిపాలిటీ కమిషనర్ బి.శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కావలి పురపాలక సంఘము పరిధిలోని వీధి విక్రయదారులు బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పియం స్వనిధి 2.0 లో భాగంగా మొదట విడత 15 వేల రూపాయలు, రెండవ విడత 25 వేల రూపాయలను పెంచి విడుదల చేస్తున్నారని తెలిపారు. వీధి విక్రయదారులు, కుటుంబ సభ్యులకు అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని బ్యాంక్‌లలో పియం సురక్ష భీమ యోజన, పియం జీవన జ్యోతి భీమ యోజన, మరియు పియం జన ధన్ యోజన పథకాల ద్వారా లబ్ధి పొందాలని తెలిపారు. స్త్రీల ఆరోగ్యం మరియు సమస్యల పరిష్కారాలను వివరించారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorisedofficer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్‌ఎక్కౌంట్‌నెం. MHFLCONNLR000005015926 & MHFLPRONLR000005016563 1. వాకా ప్రసాద్, 2.కుమ్మిత భాగ్యశ్రీ 3. కంభం దీప్తి (హామీదారు)	14-ఏప్రిల్ 2025	05-ఏప్రిల్ -2025 నాటికి రూ.18,55,015.13/- & 22,73,154.49/-	20-సెప్టెంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా,నెల్లూరు ఎస్ఆర్ఓ పరిధిలు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొత్తూరు ఏరియా, "కుమ్మరగుంట కాలనీ" పెనుబర్తి లే అవుట్, సర్వే నం.2173/1 & 2174/1, ప్లాట్ నం.162, డోర్ నం.20/1ఎ-3-600/162, (ఆస్తి పన్ను ప్రకారం) వద్ద ఉన్న 23 అంకణముల 30 చదరపు అడుగులు లేదా 187.333 చదరపు గజాల విస్తీర్ణపు కలిగియున్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.169లో స్థలం, దక్షిణం: ప్లాట్ నం.163లో స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.161లో స్థలం.			
2.	లోన్‌ఎక్కౌంట్‌నెం. MHFLPRONLR000005000098 & MHFLPRONLR000005000735 & MHFLPRONLR000005011621, 1. షేక్ మస్తాన్ 2. షేక్ షకీలా	05-జూన్ 2025	04-జూన్-2025 నాటికి రూ.5,91,112.68/- & రూ.6,18,446.23/- & రూ.4,42,685.85/-	20-సెప్టెంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: డోర్ నెం.4-84, సర్వే నం.38/1, అసెస్‌మెంట్ నెం.3848, వార్డ్ నెం:26, బుజబుజ నెల్లూరు రూరల్ మండలం, నెల్లూరు, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, బుజ బుజ నెల్లూరు ఎస్ఆర్ఓ, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524004 నందు 980 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో ఆర్‌సీసీ పైకప్పు నివాసిత భవనంతోపాటు 12 అంకణములు లేదా 96 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: షేక్ మస్తాన్ ఇల్లు స్థలం. పడమర: సిమెంటు రోడ్డు, ఉత్తరం: మంగ లీలమ్మ ఇల్లు మరియు స్థలం. దక్షిణం : మస్తాన్ యొక్క ఇల్లు మరియు స్థలం.			
3.	లోన్‌ఎక్కౌంట్‌నెం. MHFLREFNLR000005004952 1. చింతల రత్నేశ్వరయ్య, 2. చింతల శాంతి	03-జులై 2025	02-జులై-2025 నాటికి రూ.11,23,120.98/-	20-సెప్టెంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: సర్వే నం. 267, ప్లాట్ నెం. 4, అసెస్‌మెంట్: 1894, హరిజనవాడ ప్రాంతం, మనుబోలు గ్రామం, గ్రామపంచాయితీ మరియు మండలం, గూడూరు ఎస్ఆర్ఓ, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524405 నందు గల 184 చదరపు గజాల భూమి లేదా 23 అంకణాల విస్తీర్ణంతో పాటు 914 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం మొత్తంగా. హద్దులు: తూర్పు: కాంద్ర జయమ్మఇల్లు. పడమర: పంచాయతీ రోడ్డు ఉత్తరం: దారి, సౌత్: మేగనూరు రమణయ్య ఇల్లు.			
4.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLCONNLR000005015534 1.పాలెపు వేణు 2. పాలెపు ఏడుకొండలమ్మ	03-జులై 2025	02-జులై-2025 నాటికి రూ.5,03,486.85/-	19-సెప్టెంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: డోర్ నెం. 1-2 (ఇంటి పన్ను ప్రకారం), సర్వే నెం. 775, అసెస్‌మెంట్ నెం. 299, పుంజులూరుపాడు రోడ్, నిడిగుంటపాలెం రెవెన్యూ గ్రామం, & గ్రామపంచాయత్, సర్వేపల్లి బిట్-4 ఏరియా, వెంకటాచలం మండలం, ముత్తుకూరు ఎస్ఆర్ఓ, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కలిగియున్న 144 చదరపు గజాలు లేదా 18 అంకణాల భూమిలో 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి పైకప్పు నివాస భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: కోవూరు మస్తానయ్య ఇల్లు, పడమర: ప్రధాన రోడ్డు, ఉత్తరం: దాసి శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు.			
5.	లోన్ ఎక్కౌంట్‌నెం. MHFLRESNLR000005003040 1. సయ్యద్ ఖాదర్‌బాషా 2. మహమ్మద్ సాల్మా సుల్తానా	06-మే 2025	05-మే-2025 నాటికి రూ.43,71,004.84/-	19-సెప్టెంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ , ఉమ్మారెడ్డి గుంట, నెల్లూరు ఎస్ఆర్ఓ, హెచ్.ఎస్.సి నం. 3311311207146, అసెస్‌మెంట్ నం.1031097971, బిట్-1 ప్లాట్ నం: 4, నెల్లూరు, సర్వే నం.2053-2, డోర్ నం.25/2/033 & 25-13-1143 (గోడపై) వద్ద 1296 ఎస్ఎఫ్‌టి మరియు 1296 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 20 అంకణముల లేదా 160 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: వీరప్పరెడ్డి పెంచల నరసింహులు ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గొట్టిపల్లి వెంకటేశ్వర్లు ఇల్లు.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 25 సెప్టెంబరు 2025 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

కట్టువపల్లిలో స్వస్థ నారి స్వసస్త పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర- మనుబోలు: మండలంలోని కట్టువ పల్లి గ్రామ సచివాలయ పరిధిలోని హెల్త్ సెంటర్లో స్వస్థ నారి స్వసస్త పరివార్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గర్భవతులు బాలింతలు 6-3 సంవత్సరాలు పిల్లలకి ఇచ్చే పోషకాహార స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనుబోలు మండల వైద్యాధికారి పూజిత విచ్చేసి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు మరియు గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ ఆదినారాయణ మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డిపిఓ విజయలక్ష్మి పరిరక్షణలో సూపర్వైజర్ ఆదినారాయణమ్మ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంలో గర్భవతులు మరియు బాలింతలు తీసుకోవలసిన పౌష్టికా హారం గురించి మరియు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: రమణమ్మ, పి.రమణమ్మ, కల్పన, రాధా, ఉమామహేశ్వరి, దొరసానమ్మ , సంపూర్ణమ్మ, ముత్యాలమ్మ,ఆశ వర్కర్లు: సుగుణమ్మ, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చీపినాపిలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-కలువాయి : స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలంలోని చీపినాపి గ్రామంలో బుధవారం వైద్యాధికారి రమ్య ఆధ్వ ర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి రమ్య మాట్లాడుతు, మహిళల కోసం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు, అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు చెవి, ముక్కు, గొంతు,బిపి, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపి దేశి పెంచలయ్య, ఆరోగ్య విస్తరణాధికారి బి. బాలకొండయ్య, ఏఎన్ఎంలు, ఎంల్ హెచ్పిలు ,ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

జి ఎస్టీ డ్రామాను అపండి :సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గడిచిన 8 సంవ త్సరాల నుండి జి ఎస్ట. పేరుతో ప్రజాధనాన్ని అందిన కాడికి దోచుకుని ఇప్పుడు జిఎస్టీ తగ్గించాం అంటే ప్రజల నమ్మరు అని సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ అన్నారు. ఆజాద్ సెంటర్ లొ ఇన్సాఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత పరిపాలన పక్కనపెట్టి ప్రజల నుండి సొమ్ము దోచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే దేశం కోసం ధర్మం కోసం అంటూ ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా విచ్చల విడిగా ప్రతి వస్తువులపై అధిక ధరలు పెంచి జిఎస్టీ విధించి ఎనిమిది ఏళ్లలో దాదాపు 55 లక్షల కోట్ల రూపాయలను అందిన కాడికి దోచుకున్నారు . రాహుల్ గాంధీ ప్రచారం ఇవన్నీ దారి మళ్ళించడానికి ఈ జీఎస్టీ డ్రామా ఇప్పటికైనా నీచ రాజకీయాలు మాని ప్రజలకు మంచి చేయాలని లేకుంటే ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, జిల్లా సమితి సభ్యులు షాజహాన్, ఇన్సాఫ్ నగర అధ్యక్షులు లతీఫ్ అహ్మద్, ముస్వర్, బాబు తదితరులు పాల్గొన్నారు

వెంకటరెడ్డి పల్లిలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుధవారం కలువాయి మండలంలోని వెంకట రెడ్డి పల్లి గ్రామ నందు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా మహిళలకు అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన రక్తపోటు, మధుమేహం నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించారు. మరియు క్షయ వ్యాధి పరీక్షలు, బోదకాలు వ్యాధి పరీక్షలు, రక్తహీనత పరీక్షలు మరియు పీఎం జేఏవై రిజిస్ట్రేషన్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించిరు, ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అన్వర్ భాష , ఎంపీహెచ్ఈఓ అలీం అహమ్మద్, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి,ఏఎన్ఎంలు, ఎంల్ హెచ్పిలు, ఆశ వర్కర్లు అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి ,ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలి: ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఇతర దేశాలలో వైద్య విద్య ను పూర్తిచేసిన మన రాష్ట్రానికి చెందిన 700 మంది విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం. వైద్య విద్యను పూర్తి చేయాలని ఎంతోమంది విద్యార్థులు కలలు కంటుంటారని ఈ క్రమంలో కొంత మంది విద్యార్థులు మన రాష్ట్రంలో వైద్య విద్యకు సంబంధించి సీట్లు తక్కువగా ఉండటం మూలంగా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడం అందరం చూస్తున్నామన్నారు. ఇలా ఇతర దేశాల్లో వైద్య విద్యను అభ్యసించే వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా ఎక్కువగానే ఉన్నదన్నారు. ఇదే క్రమంలో మన రాష్ట్రానికి చెందిన 700 మంది విద్యార్థులు ఇతర దేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకొని పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లభించక ఎన్నో ఇబ్బందులు పడుతూ ధర్నాలు చేస్తున్నారో మనందరం చూస్తున్నామన్నారు. అక్కడ చదువుకున్న విద్యార్థులు అందరూ విజయవంతంగా వైద్య విద్యను పూర్తి చేసినట్టుగా అక్కడ విద్యా సంస్థలు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఒక రూల్ పాస్ చేసిందని కోవిడ్ సమయంలో విద్యార్థులు ఒక సంవత్సరం చదువు లేకపోయారు. కనుక ఒక సంవత్సరం అదనంగా వైద్య విద్యను అభ్యసించాలని రూల్ పెట్టిందని చెబుతున్నారు. కానీ వాస్తవంగా ఎన్ఎంసి చెప్పింది.. ఒక సంవత్సరం తరగతులు నిర్వహించమని కాదని విద్యార్థులు మిస్ అయిన తరగతులు మాత్రమే నిర్వహించాలని తెలిపిందన్నారు. కానీ అవేమీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా రెండేళ్లు కానీ, లేదా మూడేళ్లు కానీ ఇక్కడ తిరిగి మీరు వైద్య విద్యను అభ్యసించాల్సి ఉంటుందని చెప్పడం దారుణమన్నారు. అధికారులు కోర్టు ఆర్డర్ ను పట్టించుకోకుండా 2021 తర్వాత వచ్చిన రూల్స్ ను మాత్రమే పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పును కప్పిపుచ్చుకునే విధంగా ఆనాటి పరిస్థితుల్లో ఏడాది మాత్రం సరిపోతుందని మేము ఆర్డర్స్ ఇచ్చాము. కానీ మారిన రూల్స్ కు అనుగుణంగా విద్యార్థులు రెండు సంవత్సరాలు తప్పనిసరిగా ఇంటెన్సివ్ కోర్స్ పూర్తిచేయాలని ఆర్డర్ కాపీలో పేర్కొనడం దుర్మార్గ మన్నారు . వైద్య విద్యార్థులకు పర్మనెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో ఆంధ్రప్రదేశ్ లో అధికారులు ఎక్కడో తప్పు చేస్తున్నారని ప్రభుత్వం దాన్ని సరిదిద్ది 700 మంది వైద్య విద్యార్థులకు పర్మనెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సెలవుల్లో పుస్తక పఠనంపై

విద్యార్థుల దృష్టి అభినందనీయం

విశాలాంధ్ర -మర్రిపాడు: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఈనెల 22 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించిన దృష్ట్యా మర్రిపాడు విద్యార్థులు మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని గ్రంథాలయ అధికారి దివానపు నారాయణరావు సంతోషం వ్యక్తపరిచారు. పాఠశాలలు ఉన్నప్పుడు నిత్యం హోంవర్క్, స్టడీ అవర్స్ లతో బిజీ, బిజీగా గడిపిన విద్యార్థులు ఈ సెలవుల్లో గ్రంథాలయ పుస్తక పఠనంపై దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాగే ప్రతి తల్లి తండ్రి తమ చిన్నారులను గ్రంథాలయానికి వచ్చే విధంగా ప్రోత్సహించాలని తద్వారా చెడు తిరుగుళ్ళు, సెల్ ఫోన్ లకు దూరం చేయడంతో పఠనా శక్తి పెంపొందించుకుంటారని అభిప్రాయ పడ్డారు.

జిల్లా కోసం పొదుపు సిబ్బంది మహిళలు వినతి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరిని జిల్లా చేయాలని పొదుపు సిబ్బంది స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్కు ఎల్ రామ్మోహన్కు పొదుపు సిబ్బంది మహిళలు కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్ మాట్లాడుతూ గత ఆరేళ్లగా ఉదయగిరిని జిల్లా చేయాలని అనేక అవగాహన ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు.50 కిలోమీటర్లలో ఉన్న మండలాలను కలిపి వెనుక బడిన ఉదయగిరిని జిల్లా చేయాలని పొదుపు మహిళలతో డిమాండ్ చేశారు.ఇటీవలన ముఖ్యంత్రి మంత్రివర్గ ఉప సంఘం ను నియమించిందిని అందులో భాగంగా చరిత్ర నేపథ్యం గల ఉదయ గిరిలో ప్రజలు అన్నివర్గాల ప్రజాసంఘాలు విద్యార్థులు అనేక వింత లు అందజేశామన్నారు. అభివృద్ధి వలసలు నియంత్రణ నిరుద్యోగం నిర్మూలనకు వైద్యం రహదారి వెలుగొండ సీతారసాగర్ ప్రాజెక్టులు పూర్తి కి ఉదయగిరి జిల్లాతోనే సాధ్యమని అన్ని రకాలుగా అభివృద్ధి తో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ మహా కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు: 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం కందుకూరు వన్ సెక్టార్ లోని పాలూరు అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ యు ప్రభావతి నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సి టి ఆర్ ఐ న్యూట్రిషన్ లిస్ట్ డాక్టర్ నిహారిక ప్రకృతి వ్యవసాయం న్యూట్రిషన్ వంశీ గ్రామంలోని తల్లులు మరియు గర్భవతులు బాలింతలు హాజరయ్యారు. నిహారిక మాట్లాడుతూ బుధవారం టీం ఐ వై సి ఎఫ్ అంటే అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రిపాలు పట్టించడం తల్లిపాలు పట్టే విధానం పోషకాహారం లోపం వలన వచ్చే వ్యాధుల గురించి సూక్ష్మ పోషకాలు ఆహారం ద్వారా మన గవర్నమెంట్ ఫోర్టిఫైడ్ రైస్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.

కండలేరు డ్యామ్‌లో గల్లంతయిన

యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని కేశమనేని పల్లి గ్రామానికి చెందిన చెలమచర్ల శ్రీనివాసులు (28) ఈ నెల 22 న ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలువలో పడి గల్లంతయిన అయిన విషయం పాఠకులకు తెలిసిందే.అయితే బుధవారం పాత దాచూరు సమీపమున కండలేరు డ్యామ్లో మృతదేహాన్ని స్థానికులు బంధు వులు గుర్తిం చారు. పోస్టుమార్టం నిమిత్తం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శ్రీ కనకదుర్గ అమ్మవారిఆలయంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-కావలి: వివిధ అలంకరణలతో శాస్త్రోక్త బద్ధంగా విశేష పూజలు అందుకుంటున్న అమ్మవారిని దర్శించడానికి ప్రతిరోజు వందల సంఖ్యాలో భక్తులు అమ్మవారిని సందర్శిస్తూ తమ భక్తిపారవశాన్ని చాటుకుం టున్నారు. ఈ కార్యక్రమాలన్నిటిని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెపు మోహన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అచం చల భక్తిపారవ్యంతో జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రజలం దరూ ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ చైర్మన్ తలుపు మోహన్ అమ్మవారి గుడి ప్రతిష్టతను పలు విషయాలు చెప్పడం జరిగింది ఈ నవరాత్రులు ప్రతి ఒక్కరూ కుటుంబాలతో వచ్చి అమ్మవారి కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెపు మోహన్ తెలిపారు.

పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలి.సీడీ పీఓ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం.పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని సీడీ పీఓ ఉషారాణి అన్నారు. బుధవారం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం చుండి 2 అంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ సునీత అధ్యక్షతన 8వ రాష్ట్రీయ పోషణమహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు సిడిపిఓ కే ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో థీమ్ అయినటువంటి ఐవై సీ ఎఫ్, కాంప్లిమెంటరీ ఫీడింగు గురించి గర్భవతులకు బాలింతలకు 7 నుండి 3 ఇయర్స్ తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఉషారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ బాల్యం నుంచి వృద్ధుల వరకు సమతుల పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సీమంతాలు ఆరు నెలలు నిండిన బిడ్డకు అన్నప్రాసన మూడు సంవత్సరాలు నిండిన బిడ్డకు అక్షరాభ్యాసం చేయడం జరిగినది. అంతేకాకుండా తల్లుల చేత న్యూట్రిషన్ ప్లెడ్జి చేయించి తల్లుల చేత ర్యాలీ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉషారాణి, సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ రాజ్యలక్ష్మి జ్యోతి అరుణ కోటేశ్వరి అంగన్వాడి హెల్పర్స్ సుశీల,రమ తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎఫెక్టివ్ టీచింగ్ టెక్నిక్స్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-కందుకూరు : స్థానిక పామూరు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం "ఎఫెక్టివ్ టీచింగ్ టెక్నిక్స్ ప్రోగ్రాం" ను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాం ద్వారా స్వర్ణ కుమారి విద్యార్థులకు ప్రభావవంతమైన బోధన ఎలా ఉండాలి,ఉపాధ్యాయుల సామాన్య విశిష్ట లక్షణాలను గురించి వారికి తెలియజేశారు. అనంతరం సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు ఇన్నోవేటివ్ గా పాఠ్యాంశాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు నూతన పద్ధతుల్లో బోధన జరిపి విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తిని పెంచవచ్చని తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ బోధిస్తేనే విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాయత్రిదేవి అలంకారంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసి యున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారికి శ్రీ గాయత్రి అలంకారము చేశారు. శ్రీ గాయత్రి అలంకారానికి ఉభయకర్తలుగా గడ్డం రత్నయ్య - సుజాతమ్మలు వ్యవహరించారు. తదుపరి చండీ హోమము జరిగింది. సంపుటీకరణ చండీ హోమము ఉభయకర్తలుగా కె. లక్ష్మీ వెంకట సంజీవ రావు హిమబిందులు, శ్రీ సుందరేశ్వర స్వామి ఆలయము నందు శ్రీ లలితా కుంకుమార్చన/మహాన్యాసమునకు ఉభయకర్తలుగా సోమవరపు సూర్యనారాయణ రావు విజయలక్ష్మిలు వ్యవహరించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పా లంకారమునకు ఉభయకర్తలుగా కొండ్రెడ్డి భరత్ కుమార్, ఇందిరాప్రియదర్శనిలు వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల కాలక్షేపం కొరకు సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వాహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఏలూరు శిరీష, ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గూడంశెట్టి దొరబాబు, ఉత్సవ కమిటీ కార్యదర్శి బిరుదోలు చంటి గజారా నరేష్, దావులూరి జమున, మానికల నాగమణి, చీపన తేజ, రాపూరు రాధాకుమారి,చిన పెంచలయ్య, కల్లూరు వీర రాఘవేంద్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాహుల్ ,రేవంతను కలిసిన నారపరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్ కు విచ్చేయుచున్న రాహుల్ గాంధీని పొట్నూ విమానాశ్రయంలో స్వాగతం పలికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి.శాలువా బొకేతో సత్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పాట్నాలో మీటింగ్ కు వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి.కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ విషయాలను చర్చించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు కృషి చేయాలని కోరారు.

ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతకు చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి అన్నీ కూడా కండిషన్లో ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో కు సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోడౌన్ల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, మందల వెంకటేష్ శేషయ్య, బాల సుధాకర్, జిల్లా రెవెన్యూ అధికారి కె విజయ్ కుమార్, ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీమాలిక్, ఎలక్షన్ డీటీలు అషర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల రామానాయుడు కుమార్తె

వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహ కార్యక్రమం పాలకొల్లులో జరగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఇతర శాసనసభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

తల్లీ బిడ్డను కాపాడిన

ఉద్యోగిని సత్కరించిన రెడ్ క్రాస్

విశాలాంధ్ర- దగదర్తి: ఇటీవల వైకుంఠపురంలోని పాడుబడిన బావిలో పడిపోయిన తల్లీబిడ్డలను కాపాడడంలో కీలకపాత్ర వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ ఉద్యోగి, రెడ్ క్రాస్ జీవిత సభ్యుడు పొట్లూరి రమేష్ ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ సేవలను అభినందించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, గతంలో కావలి రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ బృందానికి రమేష్ ఫైర్ ఫైటింగ్ లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కావలి రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ సబ్ కమిటీ కన్వీనర్ జనిగర్ల మనోహర్ మాట్లాడుతూ కావలి పరిసర ప్రాంతాలలో ఏదైనా అగ్నిప్రమాదం జరిగిన సమాచారం తమకు ఇస్తే వెంటనే తక్షణ సహాయ కిట్ అందజేస్తామని అన్నారు. రమేష్ తమ విపత్తు నిర్వహణ కమిటీ సభ్యునిగా చేర్చుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా విపత్తు నిర్వహణ, సీపీఆర్ లో శిక్షణా కార్యక్రమాలు పునఃప్రారంభిస్తామని, ప్రతీ ఇంటిలో సీపీఆర్ చేసే విధానం తెలిసిన వ్యక్తి ఉండడం అవసరమని అన్నారు. పలువురు రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, యన్ ప్రణీత్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి హరనాథ్, ఉపాధ్యాయ సంఘ నేత కెవి రత్నం, బీజేపీ నాయకులు కంచర్ల మురళీకృష్ణ, కె బ్రహ్మానందం, మందా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన బుర్రా మధుసూదన్

విశాలాంధ్ర-కందుకూరు : వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిమాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఈరోజు తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులపై మాట్లాడారు. మంగళవారం రామాయపట్నం పోర్టు పరిశీలనకు వెళుతున్న జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, పార్టీ నేతలను పోలీసులు అడ్డుకొని ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని మధుసూదన్ యాదవ్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావిస్తూ మన ప్రభుత్వ హయాంలో 50% పోర్టు పనులను పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గంతో పాటు జిల్లాను అభివృద్ధి చేయాలన్న దృఢ నిశ్చయంతో రామాయపట్నం పోర్టును మొదలుపెడితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు నిలిపివేసి ప్రజలకు తీరని అన్యాయం చేస్తుంది 2029 లో మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోర్టు పనులను పూర్తి చేసి మనమే ప్రారంభిద్దామని జగన్మోహన్ రెడ్డి చెప్పినారని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గ పార్టీ పరిస్థితిపై ఆరా తీశారని తెలిపారు.

శాసనమండలి చైర్మన్ స్థానంలో బీద రవిచంద్ర యాదవ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ప్యానెల్ స్పీకర్గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వ్యవహరించారు. 5 వ రోజు శాసనమండలిలో బుధవారం ప్యానెల్ స్పీకర్గా వ్యవహరించి, స్పీకర్ గ సభా కార్యక్రమాలను నడిపించారు.సభలో జరిగే చర్చలను శాంతంగా వినిపిస్తూ, సభ్యుల అభిప్రాయాలకు సమాన అవకాశమిస్తూ..అధికార, ప్రతిపక్ష సభ్యుల చర్చలు సజావుగా కొనసాగేలా చూశారు.

అన్నపూర్ణగా పోలేరమ్మ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలసివున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి దసరా నవరాత్రుల సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృతాలతో పసుపు కుంకుమలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా బుధవారం పోలేరమ్మ అమ్మవారు భక్తులందరికీ అన్నపూర్ణగా దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పిడకల వెంకట సర్వారెడ్డి, కీర్తన వ్యవహ రించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.